క్లుప్తంగా

యాంత్రీకరణతో రైతులకు మేలు



రైతులకు ట్రాక్టర్ అందిస్తున్న జెడ్పీటీసీ ధూళి

రాంబిల్లి : వ్యవసాయంలో యాంత్రీకరణతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని జెడ్పీటీసీ ధూళి నాగరాజు అన్నారు. హరిపురం రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం ఆయన రాయితీపై ట్రాక్టర్, రోటో వీటర్‌ను కనకదుర్గ రైతు మిత్ర గ్రూపు రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టరుపై రూ.2 లక్షలు, రోటోవీటర్‌పై రూ.34 వేలు రాయితీని ప్రభుత్వం అందించడం అభినందనీయమన్నారు. ఏవో సుమంత మాట్లాడుతూ యంత్ర వినియోగంతో సాగు ఖర్చులు తగ్గడంతోపాటు, పనులు వేగంగా పూర్తవుతాయన్నారు. కూలీల కొరత సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ ధూళి అప్పారావు(బుజ్జి), ఎంపీటీసీ అమ్మాజీ, ఎంపీఈవో రామారావు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారి సమీక్ష నేడు

కోటవురట్ల : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను మండల ప్రత్యేకాధికారి ఉదయశ్రీ శనివారం తనిఖీలు చేయనున్నట్టు ఎంపీడీవో చంద్రశేఖర్ శుక్రవారం తెలిపారు. గొట్టివాడ రెవెన్యూ పరిధిలోని స్టోన్ క్రషర్ వెనుక జరుగుతున్న ట్రెంచ్ వర్క్ పనులను పరిశీలిస్తారన్నారు. అనంతరం ఇళ్ల నిర్మాణాలు, సంక్షేమ పథకాలపై మండల పరిషత్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 12 గంటలకు అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్టు వెల్లడించారు. అధికారులు అందరూ హాజరు కావాలని సూచించారు.

వాహన తనిఖీలు

మునగపాక : వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని మునగపాక ఎస్ఐ మహమ్మద్ ఆలీ సూచించారు. వాహనాలు నడిపేటపుడు సంబంధిత రికార్డులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని తోటాడ జంక్షన్‌లో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్ డ్రైవింగ్, అతి వేగం ప్రమాదకరమన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం సరికాదన్నారు. వాహనాలను నడిపేటపుడు తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. తనిఖీల్లో ఆయన వెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

యూకలిప్టస్ వనం దగ్ధం



దగ్ధమవుతున్న యూకలిప్టస్ వనం

రాంబిల్లి : వెల్చూరు పంచాయతీ పరిధిలో శుక్రవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. నేవల్ బేస్‌కు సేకరించిన అటవీ ప్రాంతంలోని యూకలిప్టస్ వనానికి నిప్పంటుకుని పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. సుమారు 3 ఎకరాల్లో యూకలిప్టస్ వనం దగ్ధమైంది. మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంత ప్రజలు ఆందోళన చెందారు. ఎండ తీవ్రతకు తోడు మంటల కారణంగా వేడిగాలులు వీయడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటల్ని అదుపు చేశారు.

ఉచిత వైద్య శిబిరం నేడు

రాంబిల్లి : మూలజంప గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. మాజీ సర్పంచ్ వేగి జోగినాయుడు వర్ధంతి సందర్భంగా హిందూ మిత్ర ఫౌండేషన్ సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. రోగ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహించి, మందులు అందిస్తామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వేగి అచ్చియ్యనాయుడు కోరారు.

గొట్టివాడలో 'హౌసింగ్ డే' నేడు

కోటవురట్ల : గొట్టివాడ గ్రామంలో శనివారం హౌసింగ్ డే నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ శుక్రవారం తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఉదయశ్రీ పాల్గొని, వైఎస్సార్ జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తారని వెల్లడించారు. కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులను సూచించారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

అందరికీ సంక్షేమం.. అదే జగన్ ధ్యేయం

'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కన్నబాబురాజు



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

అచ్యుతాపురం(అనకాపల్లి) : కుల, మత, ప్రాంత, పార్టీ, తరతమ భేదాల్లేకుండా బడుగు, బలహీన వర్గాలవారందరి సంక్షేమానికి కృషి చేస్తున్న వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కన్నబాబురాజు అన్నారు. అచ్యుతాపురం మండలంలోని దిబ్బపాలెం సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దిబ్బపాలెం, పిట్టవానిపాలెం, గురజాపాలెం, దొరయ్యపాలెం, పైలవానిపాలెం, నక్కవానిపాలెం, బత్తివానిపాలెం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి, నవరత్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. పార్టీలకతీతంగా సంక్షేమాన్ని అందిస్తున్నామని, ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకుంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. స్థానిక సమస్యలపై ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలిచి, మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే సీఎంగా గెలిపించాలని కోరారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, జెడ్పీటీసీ లాలం రాంబాబు, ఎంపీపీ కోన బుజ్జి, పిన్నమరాజు వాసు, అడిగర్ల దేముడు, ఇరువాడ సతీశ్, భీముని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జనం నమ్మకం జగన్

'జగనన్నే మా భవిష్యత్తు'కార్యక్రమంలో రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి



మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో గృహిణులతో మాట్లాడుతున్న వైవీ సుబ్బారెడ్డి



నక్కపల్లి వద్ద సుబ్బారెడ్డిని గజమాలలతో సత్కరిస్తున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు



నక్కపల్లిలో ఇంటికి స్టిక్కర్ అతికించిన అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతున్న సుబ్బారెడ్డి

ఎస్.రాయవరం/నక్కపల్లి : జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి అడుగడుగునా ప్రజలు హారతులు పట్టారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, అనకాపల్లి ఎంపీ డాక్టర్ భీశెట్టి సత్యవతి, పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు చింతలపూడి వెంకటరామయ్య తదితరులు వెంటరాగా ఎస్.రాయవరం, నక్కపల్లి మండల కేంద్రాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రజామద్దతు పుస్తకంలో పేర్కొన్న ప్రశ్నలకు స్థానికుల నుంచి సమాధానాలు రాబట్టి, నమోదు చేసుకున్నారు. మా నమ్మకం నువ్వే జగన్ పేరిట ముద్రించిన స్టిక్కర్లను గృహ యజమానుల అనుమతితో ఆయనే స్వయంగా వారిళ్లకు అతికించారు. మహిళలతో మాట్లాడి వారి ఫోన్ల నుంచి సీఎం జగన్‌కు మద్దతుగా మిస్డ్‌కాల్ చేయించారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ చిక్కాల రామారావు, పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు ఈర్లె అనురాధ, ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షురాలు సుజాత, వైఎస్సార్ సీపీ జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందరావు, పార్టీ అదనపు కార్యదర్శి సీతబాబు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీలు కోన లోవలక్ష్మి, ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీలు గోసల కాసులమ్మ, కాకర దేవి, పార్టీ మండల అధ్యక్షులు పాపారావు, కొణతాల శ్రీనివాసరావు, ఎంపీపీలు బాలం సూరిబాబు, బైపా శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీలు శారదాకుమారి, బొల్ల బాబ్జీ, డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షుడు మణిరాజు, వైస్ ఎంపీపీలు ఈశ్వరరావు, నానాజీ, సీతబాబు, మాజీ జెడ్పీటీసీ కొంకోట నీలేంద్రరావు, సర్పంచ్‌లు రత్నకుమారి, సురేష్‌వర్మ, వెదుళ్ల రమణ, సాదిరెడ్డి శ్రీను, రాజబాబు, పి.రాజేష్, నూకరత్నం, భూపతి అప్పారావు, దూళి శ్రీనుబాబు, పాలపర్తి పాపారావు, శానాపతి శ్రీరాములు, ఎంపీటీసీలు కొల్నాటి బుజ్జి, తిరుపతిరావు, గోవింద్, కృష్ణ, స్టూడెంట్ వింగ్‌జిల్లా అధ్యక్షుడు కొప్పిశెట్టి హరిబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు రాజేష్ ఖన్నా, మన బాలతాతారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గూటూరు శ్రీను, వైఎస్సార్‌సీపీ నాయకులు శీరం నరసింహ మూర్తి, తుమ్మా కల్పనసత్తిబాబు, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, శ్రీపతిరాజు, నారాయణమూర్తి, రాముురాజు, లక్కోజు ఆదిమూర్తి, వెదుళ్ల బంగారి, గరగా శ్రీ నివాసరావు, అద్దేపల్లి బొజ్జన్న పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన

మునగపాక : మండల వ్యాప్తంగా 'మా నమ్మకం నువ్వే జగన్'కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య పాలనాపరమైన తేడాలను గుర్తించి, వచ్చే ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించాలని అభ్యర్థించారు. మునగపాకలోని పలు క్లస్టర్ల పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోతో ఉన్న స్టిక్కర్లను అతికించడంతోపాటు, 8296082960 ఫోన్‌నెంబర్ గృహ యజమానుల మొబైల్ ఫోన్ల నుంచి మిస్డ్ కాల్స్ ఇప్పించారు.

రేవుపోలవరంలో గ్రామసభ



గ్రామ సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్యామ్‌కుమార్

ఎస్.రాయవరం : గ్రామాలు విడదీసినపుడు హద్దులు, రెవెన్యూ ఆదాయం కేటాయింపు జరగాల్సిందేనని తహసీల్దార్ శ్యామ్‌కుమార్ అన్నారు. రేవుపోలవరం గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ విభజన జరిగి 28 సంవత్సరాలు గడిచినా రెవెన్యూపరంగా రూపాయి ఆదాయం రాలేదని సర్పంచ్ చోడిపల్లి అనూరాధ చేసిన ఫిర్యాదు మేరకు మండల అధికారులు గ్రామ సభ నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఇరు గ్రామాల సమన్వయంతో అధికారికంగా గ్రామానికి రావాల్సిన ఆదాయం, సరిహద్దులను నిర్ణయించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సత్యనారాయణ, మండల సర్వేయర్ త్రిమూర్తులు, ఉప సర్పంచ్ చోడిపల్లి గోవిందు పాల్గొన్నారు.

బొలిశెట్టికి వైవీ పరామర్శ



బొలిశెట్టి గోవిందరావుతో మాట్లాడుతున్న వైవీ సుబ్బారెడ్డి

ఎస్.రాయవరం : అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందరావును పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి శుక్రవారం ఎస్.రాయవరంలోని గోవిందరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన గోవిందరావు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు నిత్యం అండగా ఉంటారన్నారు. కుటుంబ సమేతంగా తిరుమల దర్శనానికి రావాలని కోరారు. ఈ పరామర్శలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావుతోపాటు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎంపీ బీవీ సత్యవతి, మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, సర్పంచ్ భూపతి అప్పారావు, పార్టీ మండల అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఉమాదేవి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

- మండల కేంద్రానికి వచ్చిన వైవీ సుబ్బారెడ్డిని పలువురు దళిత సంఘ నాయకులు కలిసి వినతి పత్రం అందించారు. సంక్షేమ పథకాలతో పాటు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయించాలని కోరారు.

లోకోస్ యాప్‌పై అవగాహన



మాట్లాడుతున్న లీగల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్

మునగపాక : లోకోస్ యాప్‌పై అవగాహన పెంచుకోవాలని వెలుగు లీగల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో లోకోస్ యాప్‌పై జరుగుతున్న శిక్షణ కార్యక్రమం శుక్రవారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సంఘాలకు సంబంధించిన వివరాలను యాప్‌లో ఎలా నమోదుచేయాలో అవగాహన పెంచుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాలకు సంబంధించిన అన్ని వివరాలను యాప్‌లో పొందుపరచడం ద్వారా పారదర్శకత పెరుగుతుందన్నారు. వెలుగు ఏపీఎం కొండమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీసీలు దేవానంద్, ప్రకాష్, విజయ, ఉష, లలిత పాల్గొన్నారు.

2న మండల సర్వసభ్య సమావేశం

రాంబిల్లి : మే 2న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె.ఎస్.కొండలరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ జి.శిరీష అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

అభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్ పాలన

సీసీ రోడ్డు శంకుస్థాపనలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



సత్యవరం-మసాహేబుపేట రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

పాయకరావుపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేంగా పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలోని సత్యవరం నుంచి మాసాహేబుపేట సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఎంతో కాలంగా నిర్మాణానికి నోచుకోని ఈ రోడ్డుకి రూ.1.10 కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో రెండు గ్రామాల మధ్య 1.5 కిలోమీటర్ల పొడవున రోడ్డు నిర్మాణం జరగనుందన్నారు. వైఎస్సార్ యంత్ర సేవా పథకంలో భాగంగా సీహెచ్‌సీ గ్రూపు రైతులకుమంజూరు చేసిన ట్రాక్టరును అందించారు.

కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, పార్టీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, వైస్ ఎంపీపీ పల్లేల మణికంఠస్వామి, సర్పంచ్‌లు సకిలేటి రాము, గెడ్డమూరి నీలవేణి శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్‌ఖన్నా, ఎంపీటీసీ కొంతం నరేష్, పంచాయితీ రాజ్ డీఈ ఎస్.కుమార్ రాజా, పార్టీ నాయకులు గూటూరు వెంకటేశ్వరరావు, గూటూరు రామగోవిందు, గోసల, ఎగదాసు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఇక్కట్లకు శాశ్వత పరిష్కారం

రూ.48 లక్షలతో రక్షిత నీటి పథకానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాబూరావు



రక్షిత నీటి పథకానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం : వమ్మవరంలో తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారానికి రూ.2 కోట్లు కేటాయించినట్లు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు వెల్లడించారు. గ్రామంలో రూ.48 లక్షలతో చేపట్టిన రక్షిత మంచినీటి పథకానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఇప్పటికే రూ.కోటీ 52 లక్షలతో తాగునీటి పైప్‌లైన్ వేసి, ఇంటింటికీ కుళాయిలను ఏర్పాటు చేశామన్నారు. గ్రామానికి ఏళ్ల తరబడి ఉన్న రోడ్డు సమస్యను కూడా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, సర్పంచ్ పాలపర్తి పాపారావు, ఎంపీటీసీ బాలం సూరిబాబు, పెనుగొల్లు పీఏసీఎస్ చైర్‌పర్సన్ దోసపాత్రుని హనుమంతరావు, మాజీ సర్పంచ్ చిందాడ మంగ, పార్టీ మండల అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, సచివాలయ మండల కన్వీనర్ సందీప్‌కుమార్, పార్టీ నాయకులు గొంతిన సత్యనారాయణ, శ్రీపతిరాజు, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, కొర్ని రాజా రమేష్, వైబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో ఆరోగ్యంపై అప్రమత్తం



రామగిరిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వినోద్‌కుమార్

మునగపాక : వేసవి సీజన్ దృష్ట్యా ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని చూచుకొండ పీహెచ్‌సీ వైద్యాధికారి వినోద్‌కుమార్ కోరారు. మండలంలోని రామగిరిలో శుక్రవారం ఏర్పాటు చేసిన శిబిరంలో ఆయన వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పోషక విలువలతో కూడిన ఆహారం శ్రేయస్కరమన్నారు. సాధ్యమైనంత వరకు తాజా ఆహారం తీసుకోవాలన్నారు. జ్వరాలు, విరేచనాలు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. నీరు ఎక్కువగా తాగాలన్నారు. బార్లీ, గ్లూకోజ్, మజ్జిగ తరచూ తీసుకోవాలని సూచించారు. శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ నేత పల్లా రాజు పరిశీలించి, ఇలాంటి శిబిరాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య సహాయకుడు శరగడం అప్పలనాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి చరమగీతం పాడాలి



ప్రచారభేరిలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు శ్రీనివాసరావు

మునగపాక : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలతో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి, బడా వ్యాపారులను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. ఉపాధిహామీ పథకానికి బడ్జెట్‌లో 30 శాతం కుదించడం అన్యాయమన్నారు. ప్రధాని మోదీ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నేత ఆళ్ల మహేశ్వరరావు, ఆళ్ల సూరిబాబు, అప్పలనరసమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

ఐసీడీఎస్ అధికారులను అడ్డుకున్న స్థానికులు

మునగపాక : తమకు కేటాయించిన స్థలంలో అంగన్‌వాడీ కేంద్రం ఎలా నిర్మిస్తారంటూ మునగపాక బీసీ కాలనీ వాసులు శుక్రవారం అధికారులను అడ్డుకున్నారు. మునగపాకలో 30 సంవత్సరాల క్రితం బీసీ కాలనీని ఏర్పాటు చేశారు. కాలనీ ఏర్పాటులో భాగంగా సామాజిక కార్యక్రమాలకు సంబంధించి అప్పట్లో 24 సెంట్లకు పైగా స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలంలోని కొంతభాగంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్మించేందుకు అధికారులు స్థల పరిశీలన చేశారు. విషయం తెలుసుకున్న బీజేపీ సీనియర్ నేత డాక్టర్ బద్దెం సూర్యనారాయణ, కాలనీ వాసులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. స్థలం ఇచ్చేది లేదంటూ కాలనీవాసులు చెప్పడంతో అధికారులు అక్కడ నుంచి వెనుతిరిగారు.

క్షయ రోగులకు పోషకాహార కిట్లు



రోగులకు ఆహార కిట్లు అందిస్తున్న హెటెరో కంపెనీ ప్రతినిధులు



రోగులకు సరకులు అందిస్తున్న హెటెరో ప్రతినిధులు



రోగులకు పౌష్టికాహారం అందిస్తున్న వైద్యులు

యలమంచిలి : ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా యలమంచిలి సీహెచ్‌సీ పరిధిలో చికిత్స పొందుతున్న 72 మంది క్షయ రోగులకు నక్కపల్లి హెటెరో యాజమాన్యం శుక్రవారం పౌష్టికాహార కిట్లు అందించారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎంవోడీటీసీ సి.కిషోర్ కుమార్ మాట్లాడుతూ టీబీ నిర్మూలనలో భాగంగా ప్రతీ నెలా క్షయ రోగులకు పోషకాహార కిట్లను ప్రభుత్వం అందిస్తుందని, 2025 నాటికి టీబీని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కార్యచరణ రూపొందించిందన్నారు. యలమంచిలి సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డా.సురేఖ మాట్లాడుతూ ఈ పోషకాహారం ఆరుమాసాలపాటు ప్రతి నెలా టీబీ రోగులకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్స్ పి.సత్యనారాయణ, రాధిక, రోజారమణి తదితరులు పాల్గొన్నారు.

హెటెరో సహకారంతో 476 మందికి అందజేత

నక్కపల్లి : మండలంలోని హెటెరోకంపెనీ యాజమాన్యం టీబీ వ్యాధితో బాధపడేవారికి పోషకాహారం పంపిణీ చేసింది. శుక్రవారం నక్కపల్లి 50 పడకల ఏరియా ఆస్పత్రిలో రోగులకు పోషకవిలువలతోకూడిన నిత్యావసర సరకులను కంపెనీ డీజీఎంలు కుళ్లాయి రెడ్డి, సుబ్బారెడ్డిలు అందించారు. సుమారు రూ.20 లక్షల విలువైన సరకులను, మండలంలోని 476 మంది రోగులకు ఆరుమాసాల పాటు అందిస్తామన్నారు. కంపెనీ చైర్మన్ బండి పార్థసారథిరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. సరుకుల్ని సద్వినియోగం చేసుకోవడంతోపాటు, ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న మందులు తీసుకుని త్వరగా కోలుకోవాలని అభిలషించారు. కార్యక్రమంలో వైద్యులు ఈశ్వరప్రసాద్, శారదాబాయి, కంపెనీ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల : టీబీ రోగులకు ప్రభుత్వం ఆసరాగా ఉంటోందని సీహెచ్‌సీ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి అన్నారు. స్థానిక కమ్యూనిటీ ఆస్పత్రిలో శుక్రవారం టీబీ రోగులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబీ వ్యాధి పట్ల భయాందోళన అక్కర్లేదని, తగు చికిత్స చేయించుకోవడం ద్వారా శాశ్వతంగా నయం చేయవచ్చన్నారు. జాగ్రత్తలు తీసుకుంటూ క్రమం తప్పకుండా చికిత్స తీసుకోవాలన్నారు. టీబీ రోగులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో మందులను ఉచితంగా అందిస్తోందన్నారు. కార్యక్రమంలో కె.వెంకటాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి సంతోష్‌కుమార్, ఎంపీహెచ్‌ఈవో గోవిందరావు, పీహెచ్ఎన్ సీహెచ్ రమణమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు మోదీ దాసోహం



ప్రచార భేరి సభలో మాట్లాడుతున్న ప్రభావతి

అచ్యుతాపురం(అనకాపల్లి) : దేశంలో మోదీ విధానాలతో అట్టడుగు వర్గాలకు మరింత అన్యాయం జరుగుతోందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ప్రభావతి ఆరోపించారు. అచ్యుతాపురం మండలంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో యలమంచిలి నియోజక వర్గ స్థాయి సీపీఎం సమావేశంలో శుక్రవారం ఆమె పాల్గొన్నారు. సీపీఎం మండల కార్యదర్శి రొంగలి రాము అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు తహసీల్దార్ కార్యాలయం మీదుగా సంతబయలు వరకూ సీపీఎం, సీపీఐ ప్రచార భేరి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రుత్తల శంకర్‌రావు, వీవీ శ్రీనివాసరావు, ఆళ్ల మహేశ్వరరావు, ఎస్.బ్రహ్మాజీ, దేముడునాయుడు, సీపీఐ నాయకులు రాజాన దొరబాబు, మాధవరావు, సన్యాసిరావు, సీపీఎం నాయకులు సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

మండే ఎండలు.. నిర్మానుష్యంగా రోడ్లు

మునగపాక : గత కొన్ని పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఉదయం 11 గంటలు దాటాక బయటికి వచ్చేందుకు ప్రజలు భయపడుతున్నారు. ఏప్రిల్‌లోనే ఇలా ఉంటే, మే నెలలో ఎండల తీవ్రత మరెంతగా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఇంటి నుంచి బయటకు వచ్చేవారు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కొంతమంది చలివేంద్రాలు, మజ్జిగ తదితర శీతల పానీయాలను ఆశ్రయిస్తున్నారు. రైతులు కూడా పదిగంటల్లోపే పొలం పనులు ముగించుకుని ఇంటి బాట పడుతున్నారు. సాయంత్రం 4 గంటలు దాటుతున్నా ఎండల తీవ్రత తగ్గడం లేదు.